01ATP01_01ATP01.qxd 01-04-2023 PM 11:15 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 02 ఏప్రిల్ 2023 పేజీలు : 04

రణరంగాన్ని తలపించిన పుట్టపర్తి

-పల్లె, దుద్దుకుంట వర్గాల మధ్య దాడుల పర్వం

రణరంగాన్ని తలపిస్తున్న పుట్టపర్తి దృశ్యం

పుట్టపర్తి, ఏప్రిల్ 01, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం వైసిపి, టిడిపి శ్రేణుల పరస్పర దాడులతో రణరంగంగా మారింది. యావత్ రాష్ట్ర ప్రజలను రాజకీయ పార్టీల నేతలను మీడియా దృష్టి తనవైపు మరల్చి ఉత్కంఠత రేకెత్తించింది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓడిసి మండలంలో జరిగిన బహిరంగ సభలో పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిలపై ఘాటుగా విమర్శలు చేయడం జరిగింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తన ప్రత్యర్థి పల్లె రఘునాథ్ రెడ్డి, నారాలోకేష్‌లపై సవాల్ విసిరారు. ఎవరి హయాంలో పుట్టపర్తి అభివృద్ధి జరిగిందో తేల్చుకుందాం రా అంటూ నారా లోకేష్, పల్లెలకు పుట్టపర్తిలోని సత్యమ్మదేవాలయం వద్ద వేదిక అంటూ సవాల్ విసిరారు. దీంతో ఆ సవాల్‌ను స్వీకరించిన పల్లె తాను కూడా సిద్ధమని మీడియా ముఖంగా ప్రతిసవాల్ చేశారు. దీంతో శనివారం నాడు సత్యమ్మ దేవాలయం వద్ద తన అనుచరులతలో కలసి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అక్కడకు చేరుకున్నారు. అప్పటికే టిడిపి కార్యాలయం వద్ద పోలీసులు మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డినినిర్బంధించడంతో ఆయన తన అనుచరులతో కలసి టిడిపి కార్యాలయం రెండవ అంతస్తు నుండి పక్కదారిలో హనుమాన్ సర్కిల్ వద్దకు చేరుకున్నారు. అక్కడ తన కారు పైకెక్కి సవాల్ విసురుతూ తేల్చుకుందాం రండి అంటూ ఆవేశానికి గురయ్యారు. అక్కడున్న కొందరు వైసిపి పార్టీ సభ్యులు ఆకతాయిలు

మిగతా 4లో...

యువనేతకు జన నీరాజనం

- 'ధర్మవరం' సరిహద్దులో వినూత్న స్వాగతం - యువగళం పాదయాత్రకు జనమే జనం

జనం మధ్య పరిటాల శ్రీరామ్‌తో కలసి నడుస్తున్న నారా లోకేష్, టిడ్కో ఇళ్లను సెల్ఫీ తీసుకుంటున్న నారా లోకేష్

ధర్మవరం టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ నిర్వహిస్తున్న యవగళం పాదయాత్ర శనివారం ధర్మవరం నియోజకవర్గంలో ప్రవేశించింది. 57వ రోజుకు చేరిన ఈయాత్రకు ధర్మవరం సరిహద్దులో వినూత్నంగా స్వాగతం లభించింది. నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విశేషంగా జనం తరలివచ్చి లోకేష్‌కు నీరాజనం పట్టారు. రాత్రి విడిది కేంద్రం నుండి ఆలస్యంగా ప్రారంభమైన పాదయాత్ర ధర్మవరం నియోజకవర్గ సరిహద్దుకు మధ్యాహ్నం 1 గంటకు చేరుకున్నారు. జనంసంద్రంను తలపించిన ఈ ప్రాంతమంతా లోకేష్‌ను స్వాగతిస్తూ చేసిన కేరింతలు మిన్నంటాయి. విచిత్ర వేషధారణలు, యువగళం అని రాసిన పసుపురంగు బెలూన్లు, ఎన్‌టిఆర్, నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్, పరిటాల రవీంద్ర, పరిటాల శ్రీరామ్‌ల మినీ కటౌట్లు, గురవయ్యలు, ఉరుముల సందడితో లోకేష్‌కు స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు, గజమాలలతో ఆహ్వానం పలికారు. మహిళలు పూర్ణకుంభాలతో పాటు, మంగళ హారతులతో స్వాగతించారు. పాదయాత్రకు ఎదురేగిన జనం ఆనందంతో తమ అభిమాన నాయకునికి అపూర్వ స్వాగతం పలికారు. గ్రామగ్రామాన జనం బాణసంచా కాల్చి ఆహ్వానం పలికారు. పట్టణంలో నారా లోకేష్‌ను స్వాగతిస్తూ వేసిన ఫ్లెక్సీల పరంపర కనిపించింది. కనీవినీ ఎరుగని రీతిన వచ్చిన జనాన్ని చూసిన నాయకులు ఉబ్బితబ్బిబ్బయ్యారు. వచ్చే ఎన్నికల్లో విజయం తమదేనన్న ధీమా వ్యక్తం చేశారు. పెళ్ళుబికిన నూతన ఉత్సాహం వారిలో కనిపించింది. సమస్యలు తెలుసుకుంటూ బరోసా ఇచ్చిన నారా లోకేష్: జనంతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి బరోసా కల్పిస్తూ సాగిన యువగళం పాదయాత్ర నారా లోకేష్ ఉన్నత భావాలకు అద్దంపడుతోంది. విడిది కేంద్రం నుండి ప్రారంభమైన పాదయాత్ర రాప్తాడు నియోజకవర్గంలోని నామాల క్రాస్, ప్యాదిండి గ్రామాల్లో స్తానికులతో లోకేష్ మాట్లాడారు. ప్రభుత్వ పథకాల అమలు,అవి ప్రజలకు అందుతున్న తీరుని అడిగి తెలుసుకున్నారు. పార్టీ

అధికారంలోకి వస్తే సమస్యల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడును ఆశీర్వదించాలని ఆయన కోరారు. గ్రామంలో పలుచోట్ల లోకేష్‌కు అడ్డుతగులుతూ తమ సమస్యలను వినిపించారు. ధర్మవరం నియోజకవర్గం సరిహద్దులో నిర్మించిన టిడ్కో ఇళ్లను గమనించి వాటి బాదితులతో మాట్లాడారు. నిర్మించిన ఇళ్ళను ఇంతవరకూ పంపిణీ చేయకపోడంపై

మిగతా 2 లో...

అప్పర్ భద్రా ప్రాజెక్టు నిర్మాణంతో

ఏపికి తీవ్ర అన్యాయం..

- రాష్ట్రాల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి ప్రభుత్వం - ఇరిగేషన్ ప్రాజెక్టులను గాలికి వదిలేసిన సీఎం
- రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో

కర్ణాటక రాష్ట్రంలో అప్పర్ భద్రా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే ఏపిలో రాయలసీమ ఎడారిగా మారే ప్రమాదం ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు జీవనాడిఅయిన పోలవరం జాతీయ ప్రాజెక్టును పూర్తి నీటి సామర్థ్యంతో నిర్మించాలని కర్ణాటకలో బిజెపి ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న అప్పర్ భద్ర ప్రాజెక్టును ఆపాలని జిల్లా కేంద్రంలోని కమ్మభవన్‌లో అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, సీనియర్ నాయకుడు ఎంవి రమణ, సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దాదా గాంధీ, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి పెద్దన్న, కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాటమయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. కర్ణాటక ఎన్నికల లబ్దికోసమే అప్పర్ భద్ర లిఫ్ట్ ఇరిగేషన్‌ప్రాజెక్టును అక్రమంగాన ఇర్మిస్తున్నారని ఏకరువు పెట్టారు. ప్రాజెక్టు నిర్మాణానికి సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతులు సైతం లేవని స్పష్టం చేశారు. అప్పర్ భద్రా ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రప్రజలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఇంత జరుగుతున్నా ఇటీవల బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం అప్పర్ భద్ర నిర్మాణానికి 5వేల మూడువందల కోట్ల రూపాయలు కేటాయించిందని మండి పడ్డారు. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారేగానీ నిధులు ఏ మాత్రం మంజూరు చేయడం లేదని దుయ్యబట్టారు. ఇప్పటి వరకు పోలవరం ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన 2వేల 9 వందల కోట్లు కేంద్రం ఇవ్వాల్సి ఉండగా ఆ అంశాన్ని పట్టించుకోకుండా అప్పర్ భద్రాకు 5వేల కోట్ల పై చిలుకు నిధులు

మిగతా 4లో...

టిడిపి అధికారంలోకి వస్తే

వైసీపీ ఎమ్మెల్యే అవినీతిపై విచారణ జరిపిస్తాం

- అధికారంలోకి రాగానే కేతిరెడ్డి భూ అక్రమాలపై విచారణ జరిపిస్తాం - యువనేత నారా లోకేష్ వెల్లడి

ధర్మవరంలో శనివారం పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్, ఇతర టిడిపి నేతలు

అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం సమీపంలోని ఎర్రగుట్టను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆక్రమించి విలాసవంతమైన ఫామ్ హౌస్ నిర్మించుకున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. టీడీపీప్రభుత్వం అధికారంలోకి రాగానే కేతిరెడ్డి భూ కబ్జాలపై ప్రత్యేక బృందంతో విచారణ చేయిస్తారని, రాష్ట్రంలోని వైసీపీ ఎమ్మెల్యేల అవినీతి పై కూడా విచారణ జరిపిస్తామని శనివారం మీడియాకి విడుదల చేసిన ఒక ప్రకటనలో నారా లో కేష్ వెల్లడించారు. గుట్టపై విలాస వంతమైన భవనంతోపాటు అందులో రేసింగ్ ట్రాక్, గుర్రపు స్వారీ కోసం ప్రత్యేక ఏర్పాటు చేసుకున్నారని పేర్కొన్నారు. ధర్మవరంరెవెన్యూ పరిధిలోని 902 నుంచి 909 సర్వే నెంబర్లలో ఎర్రగుట్టపై ఉన్న 15 ఎకరాలను దొంగ పత్రాలు సృష్టించి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కాజేశారని ఆయన ఆరోపించారు. ఎర్రగుట్టపై భూములను కొట్టేయడానికి అక్రమంగా లింకు డాక్యుమెంట్లు సృష్టించినట్లు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఓ ఫైనాన్స్ కంపెనీ నుంచి సదరు సర్వే నెంబర్‌పై రుణాలు తీసుకున్నట్లు డాక్యుమెంట్లు తయారు చేశారని, రుణాలు తిరిగి చెల్లించక పోవడంతో వాటిని వేలంలో తమ కుటుంబ సభ్యులు కొన్నట్లు రికార్డులు తయారు చేసి భూములను కొట్టేశారు. ఎర్రగుట్టపై మరో 5 ఎకరాలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కుటుంబంలోని మహిళ పేరుతో ఆన్‌లైన్‌లో నమోదు చేశారని, ఇవి పిత్రార్జితంగా ఆమెకు సంక్రమించినట్లు రికార్డుల్లో చూపారన్నారు. అయితే సదరు కుటుంబ సభ్యురాలిది కర్నూలు జిల్లా గాక ఇక్కడికి ఇచ్చి వివాహం చేశారు. కర్నూలు జిల్లాకు చెందిన మహిళ తండ్రికి ఇక్కడ గుట్టపై భూమి ఎలా సంక్రమించిందని అధికారుల్ని ప్రశ్నించారు. ఎర్రగుట్టపై ఉన్న సర్వే నెంబర్లకు సంబంధించి రికార్డులు సమర్పించాలని ఆర్‌టిఐ ద్వారా అడగగా వాటికి సంబంధించిన రికార్డులు లేవంటూ అధికారులు సమాధానం ఇస్తున్నారని చెప్పారు. రికార్డుల్లో లేని భూమి ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల పేరుతో ఎలా నమోదు అయిందని ప్రశ్నించారు. అలాగే పోతుల నాగేపల్లి పరిధిలోని 42, 43 సర్వే నెంబర్లలో అసైన్డ్ భూములను రైతులను బెదిరించి లాక్కోవాలని ప్రయత్నించినట్లు ఆరోపించారు. విషయం ఎస్సీ కమిషన్ వరకు వెళ్లడంతో అప్పటి కలెక్టర్ గంధం చంద్రుడు అడ్డుకున్నారని తెలిపారు. అందుకే ఆయనపై కక్ష పెంచుకుని ఇక్కడి నుంచి బదిలీ చేయించినట్లు ఆరోపించారు. తేదేపా అధికారంలోకి రాగానే ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి భూ అక్రమాలతోపాటు రాష్ట్రంలోని వైకాపా ఎమ్మెల్యేలందరిపై ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మహిళాభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న సీఎం జగన్: మంత్రి ఉషాశ్రీ చరణ్

చెక్కును అందజేస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మహిళా అభ్యున్నతికి నిరంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ పేర్కొన్నారు. శనివారం కళ్యాణదుర్గం పట్టణంలో వైఎస్ఆర్ ఆసరా 3వ విడత వారోత్సవాలలో పాల్గొని ఆసరా మెగా చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు ఎమ్మెల్సీ వాల్మీకి మంగమ్మ పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న వైఎస్ఆర్ ఆసరా 3వ విడత వారోత్స వాలలో నేడు కళ్యాణదుర్గం నియోజకవర్గం కళ్యాణ దుర్గం పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణంలో నిర్వహించిన వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాలలో ఆసరా చెక్కును మహిళా సంఘాలకు అందజేశారు. అనంతరం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్ సంకల్పం

- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

విద్యార్థితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందించాలన్నది సీఎం జగన్ సంకల్పమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. నారాయణపురం పంచాయితీ పరిధిలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇదే సందర్భంలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలు త్వరితగతిన పరిష్కరించే దిశగా కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ... ముఖ్యమంత్రి మూడున్నరేళ్ల పాలనలో దేశంలో ఎక్కడా లేని విధంగా గడప వద్దకే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా ప్రజల వద్దకే పరిపాలనను చేరువ చేశారన్నారు. అవ్వా తాతలకు తెల్లవారు జామునే పింఛన్లు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. అభివృద్ధి సంక్షేమానికి సమ ప్రాధాన్యతను అందిస్తున్నారన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలో మూడున్నరేళ్ల పాలనలో రోడ్లు, డ్రైనేజీలు మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. కార్యక్రమంలో జడ్పి చైర్మన్‌బోయ గిరిజమ్మ, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, మహిళా విభాగం నగరాధ్యక్షురాలు కృష్ణవేణి, ఎంపిటిసి నాగేంద్ర, వైసీపీ నేతలు జగన్‌మోహన్‌రెడ్డి, మల్లెల వేణుగోపాల్‌రెడ్డి, డి.మధన్‌మోహన్‌రెడ్డి, కృష్ణరెడ్డి, హజీవలి పాల్గొన్నారు.

లోకేష్ అంటే వైసీపీ నాయకులకు ఎందుకంత భయం

- మాజీ మంత్రి పరిటాల సునీత - ఈ నెల 3వ తేదిన బత్తలపల్లి మండలం మీదుగా రాప్తాడు నియోజకవర్గంలోకి ఎంట్రీ

అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో

నారా లోకేస్ అంటే వైపీపీ నాయకులకు ఎందుకంత భయమని, ఆయన పాదయాత్ర చేస్తుంటే ఎందుకిలా మతి తప్పి విమర్శలు చేస్తున్నారని మాజీ మంత్రి పరిటాలసునీత ప్రశ్నించారు. యువగళం పాదయాత్ర ప్రస్తుతం ధర్మవరం నియోజకవర్గంలో సాగుతుండగా, మరోసారి లోకేష్ రాప్తాడు నియోజకవర్గంలోకి రానున్నారు. ఇప్పటికే చెన్నేకొత్తపల్లి మండలం మీదుగా ధర్మవరంలోకి ప్రవేశించిన నారా లోకేష్ పాదయాత్ర ఆదివారం బత్తలపల్లి మండలం సంజీవపురం సమీపంలోని ముష్టూరు క్రాస్ వరకు సాగనుంది. ఆ రోజు రాత్రి లోకేష్ అక్కడే బస చేయనున్నారు. తిరిగి 3వ తేది సంజీవపురం, ఎర్రాయపల్లి తరువాత రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రూరల్ పరిధిలోని మన్నీలకు చేరుకోనుంది. అక్కడి నుంచి కృష్ణంరెడ్డిపల్లి, ఇటుకలపల్లి, ఎస్కేయూనివర్సిటీ, ఆకుతోటపల్లి వరకు సాగనుంది. రాత్రి ఆకుతోటపల్లి వద్ద లోకేష్ బస చేయనున్నారు. ఈ మార్గంలో లోకేష్‌కు భారీగా స్వాగతం పలికేందుకు వివిధ గ్రామల ప్రజలు సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మాజీ మంత్రి పరిటాల సునీత పరిశీలించారు. లోకేష్ భోజనం పాయింట్ నుంచి రాత్రి బస ప్రదేశం వరకు ఆయా ప్రాంతాల్లో సునీత పర్యటించారు. అక్కడే స్థానిక నాయకులతో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. కార్యకర్తలకు భజనం, తాగునీటి వంటి వాటిపై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఎవరూ ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. ఇప్పటికే రాప్తాడు, ధర్మవరం, నియోజకవర్గాల్లో లోకేష్ పర్యటనకు భారీ స్పందన వచ్చిందన్నారు. జనం స్వచ్ఛందంగా వచ్చి యాత్రలో పాల్గొన్నారన్నారు. ఇది చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఎన్ని చేసినా లోకేష్‌కు జనం నుంచి వస్తున్న స్పందనను ఆపలేరన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

ఆంజినేయస్వామికి ప్రత్యేక పూజలు

బొమ్మనహాళ్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో వెలిసిన పవిత్ర పుణ్య క్షేత్రమైన ఆంజినేయస్వామి ఆలయం లో శనివారం చైత్రమాసం ఆంజినేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి నట్లు అర్చకులు అనిల్‌స్వామి తెలిపా రు. వేద మంత్రాలతో అభిషేకాలు నిర్వహించినట్లు వారు తెలిపారు. స్వామికి ప్రత్యేక అలంకరణ, తమల పాకుల పూజలు నిర్వహించామ న్నారు. స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఉచిత ప్రసాదం ఏర్పాటు చేసినట్లు అన్నదాన కమిటీ చైర్మన్ రామాంజినేయులు తెలిపారు. భక్తులకు శుద్ధనీరు అందించినట్లు గ్రామ సర్పంచు పరమేశ్వర తెలిపారు. స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు అన్ని సౌకరార్యలు ఏర్పాటుచేసినట్లు కె.నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ధర్మకర్తలు వన్నూరుస్వామి, శాంతయ్య, మాజీ ఎంపిటిసి తులసమ్మ, ఎంపిటిసి చిక్కన్న, ఆలయ సిబ్బంది ఓబన్న, వైఎస్ఆర్‌సిపి నాయకులు జగన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రంథాలయ భవన నిర్మాణంకు త్వరలో శంకుస్థాపన చేస్తా ఉమామోహన్‌రెడ్డి

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 01 ప్రభాతవార్త, : త్వరలో నూతన గ్రంథాలయ నిర్మాణం కు శంకుస్థాపన చేస్తానని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఉమా మోహన్‌రెడ్డి అన్నారు.మండ లంలోవున్న గ్రథాలయంను శనివారం అకస్మిక తనికీ నిర్వహించిన చైర్మెన్ రికా ర్డులను పరిశీలించి గ్రంథాల యం పాత తహశీల్దార్ భవనంలో నిర్వహించడం చూసిన చైర్మెన్ విధ్యార్థులు తమమేధోశక్తిని ఉన్తకపఠనంద్వానా పెంపొందించుకొనే గ్రంథాలయం శిధిలావ్యవస్థలోవున్న భవనంలో నిర్వహించడం చూసిన చైర్మెన్ నూతన భవన నిర్మాణంకొరకు గతంలో కేటాయించిన స్థలంను పరిశీలించి త్వరలో నూతన భవన నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమంకు శ్రీకారం చేస్థామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ యల్‌యం మోహన్‌రెడ్డి,లైబ్రెరియన్ ఏర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు

గ్రంథాలయ నిర్మాణస్థలంను పరిశీలిస్తున్న దృశ్యం

టీడీపీ నాయకుడి మృతి.. పలువురి సంతాపం

మృతి చెందిన చెన్నారెడ్డిగారి దేవేంద్ర (ఫైల్‌ఫోటో)

బొమ్మనహాళ్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని బొమ్మనహాళ్ గ్రామంలో నివాసం గల చెన్నారెడ్డి గారి దేవేంద్ర(57) కొద్దిరోజులుగా అనారోగ్యంతో కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరులో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లుకుటుంబ సభ్యులు తెలిపారు. వారి మృతిపై పలువురు భౌతిక కాయాన్ని దర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతి చెందిన దేవేంద్రకు ఇద్దరు కుమారులు, భార్య ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. వారి మృతిపై ఏపి ఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు ముల్లంగి నారాయణస్వామి, శరణప్ప గౌడ్, గోవిందవాడ లోకేష్, హరే సముద్రం లక్ష్మినారాయణ, టీడీపీనాయకులు మాజీమండలకన్వీనర్ చలపతి, ఉంతకల్లు చంద్రహాస్, పయ్యావుల బాబు, సర ప్ంచు వన్నూరమ్మ, వైస్‌ప్రెసి డెంట్ హనుమంతప్ప, నాగరాజు స్వామి, మాజీ సర్పంచు రమేష్, మాజీ జడ్పిటిసి జగన్నాథ్‌రెడ్డి, ఎల్‌బి నగర్, బలరామిరెడ్డి, ఎల్‌బి నగర్ వెంకటే షులు, గుర్రం శీనప్ప, జగన్నాథ్‌రెడ్డి, పార్టీలకు అతీతంగా పాల్గొన్నారు.

మంత్రి ఉషాశ్రీ చరణ్ సబ్సిడి మోటార్ల అవినీతిపై విచారణ చేయాలి

- దళిత, గిరిజన, కమ్యునిస్టు నాయకులు ప్రజా సంఘాల నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : నియోజకవర్గానికి గతంలో విడుదల అయినటువంటి సబ్సిడి మోటర్ల అవినీతి విషయం లో మంత్రి అవినీతి అక్రమాలను కప్పి పుచ్చుకునే క్రమంలో భాగంగానే ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెట్టించి, ఈ విషయంలో మరీ దారుణంగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులపై కూడా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించి, సబ్సిడి మోటార్ల అవినీతి అక్రమ విషయంలో మీ అవినీతిని కప్పి పుచ్చుకునే చేస్తున్న ప్రయత్నం నిజం కాదా..? మీ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే.. నేను ఒక బిసి మహిళలను నాకు బిసిలపై, ఎస్సీ, ఎస్టీలపై ప్రేమ ఉంది అని గొప్పలు చెప్పుకుంటున్నారు. మీకు బిసిలపై ఎంత ప్రేమ ఉందో ఒక్కసారి మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి చేసిన చర్యల వలన, చేస్తున్న పనుల వలన కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలకు అర్థమైంది. మీరు కూడా ఈ విషయంపై ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోండి, ఇదే కళ్యాణదుర్గం నియోజకవర్గ చరిత్రలో మొట్టమొదటి మున్సిపల్ చైర్మన్గఆ అయినటువంటి బడుగు బలహీన వర్గాలకు చెందిన రాజ్‌కుమార్ పట్ల మీరు ఎంత దుర్మార్గంగా ప్రవర్తించారో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు. నారాయణపురం తలారి వెంకటేషులు, గోళ్లసూరి, కళ్యాణదుర్గం పట్టణ ప్రజలు ఆరాధ్యదైవంగాకొలిచే స్వర్గీయ లారీ మచ్చన్న కుమారుడు తిప్పేస్వామి మీ రాజకీయ కుట్రల వలన ఇబ్బంది పడిన మాట వాస్తవం కాదా..? మీ సొంత కులస్తుడు అయిన దేవన్న, దొనస్వామి మీ కక్ష సాధింపుల వలన ఎంత ఇబ్బంది పడ్డారో నియోజకవర్గ ప్రజలందరికీ తెలసన్నారు. ఇంత మంది బిసిలను మీ అధికార దాహం కోసం, వాడుకుని వీరి అందరిని బలి పశువులు చేసిన విషయం అందరికీ తెలుసన్నారు. మీరు బిసిల పక్షపాతి అని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి గోపాల్ సిపిఎం అచ్యుత్ ప్రసాద్, ఎ స్సీ సెల్ నాయకులు మల్లెపల్లి నారాయణ, కొల్లపురప్ప, ఐదుకళ్లు మజీ సర్పంచు రామాంజినేయులు, దళిత జన జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌కె రాజు, గిరిజన సంక్షేమసంఘం అధ్యక్షులు తిప్పేస్వామి నాయక్, ధనుంజయ్‌నాయక్, ఎల్‌ఆర్‌ఎఫ్ నాయకులు ఓబులేసు, ఎరిస్వామి, మద్దల చెరువు చంద్ర, ఎమ్మార్పిఎస్ నాయకులు, పాలవాయి సుధాకర్, కన్నేపల్లి రమేష్, కాంగ్రెస్ నాయకులు ప్రసాద్, జై భీమ్ పరిరక్షణ సమితి అధ్యక్షులు విలియమ్స్, బి.రాజు, నూతిమడుగు ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

దళిత, గిరిజన, కమ్యునిస్టు నాయకులు ప్రజా సంఘాల నాయకులు

హిందూపురం తహశీల్దార్‌గా అదనపు బాధ్యతలు

కొత్తచెరువు, ఏప్రిల్ 01, ప్రభాతవార్త :

మండల తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న రామాంజినేయులు రెడ్డిని హిందూపురం తహశీల్దార్‌గా అదనపు బాధ్యతలను ఇస్తూ జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆయన తహశీల్దార్ బాధ్యతలు తీసుకున్నట్లు తెలియజేశారు. గత సంవత్సరం ఇక్కడ పని చేస్తున్న తహశీల్దార్ శ్రీనివాసులు బదిలీపై వెళ్ళారు. అప్పటి నుండి ఇప్పటి వరకు వివిధ మండలాల్లో పని చేస్తున్న తహశీల్దార్‌లు ఇన్‌చార్జ్‌లుగా నియమించారు. ఇప్పుడు కూడా అదనపు బాధ్యత క్రింద తహశీల్దార్ రామాంజినేయు లు రెడ్డిని నియమించడం జరిగింది.

తహశీల్దార్ రామాంజినేయులు రెడ్డి

10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం

లేపాక్షి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : మండల కేంద్రమైన లేపాక్షిలో మూడు పరీక్షా కేంద్రాల్లో 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఇందుకు సంబంధించి ఏర్పాట్లు సర్వం సిద్ధం చేసినట్లు ఎంఇఒ నాగరాజు శనివారం తెలిపారు. ఈ మేరకు ఎంఆర్‌సి కేంద్రంలో 10వ తరగతి పరీక్షలకు సంబంధించి ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం పరీక్షా కేంద్రాలను పరిశీలించి తగిన ఏర్పాట్లు సిద్ధం చేశారా లేదా అనే విషయాలపై ఆయన ఆరా తీశారు. ఈ సందర ్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ఏపి గురుకుల పాఠశాలలో 286 మంది విద్యార్థులు, వివేకానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 275 మంది, ఎన్ఎస్ఆర్ జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో 288 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. అయితే పరీక్షలు వ్రాసే విద్యార్థులందరికి డెస్క్ మీద పరీక్షలు వ్రాసే విధంగా ఏర్పాటు చేశామని, ప్రతి గదిలో ఫ్యాన్లు, లైటింగ్, తాగునీటి సౌకర్యం సమకూర్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పరీక్షలకు 40 మంది ఉపాధ్యాయులు, 24 మంది ఇన్విజిలేటర్లను నియమించామని, ఒకొ ్కక్క చీఫ్‌సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లను కేటాయించామన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరుగుతుందని ఎంఇఒ పేర్కొన్నారు.

రూ.10 వేలు విరాళం అందచేసిన కొండూరు మల్లికార్జున

విరాళం అందచేస్తున్న కొండూరు మల్లికార్జున

హిందూపురం టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీఅక్కమహాదేవి ఆలయానికి వీరశైవసంఘం ముఖ్యనలహాదారులు కొండూరు మల్లికార్జున శనివారం 10 వేల రూపాయలను విరాళంగా అందచేశారు. మే 6వతేదీ శ్రీఅక్కమహాదేవి జయంతిని పురస్కరించుకుని ఆయన తనవంతుగా ఆలయానికి ఈ విరాళాన్ని అందచేశారు. దీంతో ఆలయ నిర్వాహకులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

రోగులకు బ్రెడ్లు-పండ్లు పంపిణీ చేస్తున్న దివ్యాంగులు విశ్రాంత ఉపాధ్యాయులు చంద్రమౌలి

- రోగులకు బ్రెడ్లు-పండ్లు పంపిణీ

బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర ్గం టౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : దివ్యాంగ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చంద్రమౌలి తన 83వ ఏట జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పంచిపెట్టి అందరిని ఆశ్చర్య పరిచారు. ఇంటిలో కుటుంబ సభ్యులతో జరుపుకోవాల్సిన జన్మదినాన్ని వినూత్నంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి ఆరోగ్యంగా ఉంటే ఎంతకాలమైన జీవించవచ్చని సందేశాన్ని చాటా చెప్పారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చంద్రమౌలికి 83 సంవత్సరాలు వచ్చిన అంగవైకల్యం తప్ప మానసికంగా ఎంతో ఆరోగ్యంగా ఉన్నానని తనకు బిపి, షుగర్ లాంటి అనారోగ్య సమస్యలు ఏవి లేవని ప్రభుత్వం నుంచి వస్తున్న పెన్షన్‌తో ఆరోగ్యంగా సంతోషంగా జీవస్తున్నానని ఆయన పేర్కొన్నారు. 83 సంవత్సరాల వయసులో కర్ర చేత పట్టినా, కుర్రాడి లాగా నూతన వస్త్రాలు గురించి, తన సహోదరులను అభిమానులను వెంట తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రి చేరుకుని అక్కడి కేక్ కట్ చేసి రోగులందరికీ బ్లడ్‌లో పండ్లు పంచిపెట్టి అందరితో సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది కూడా చంద్రమౌళి ప్రశంసిస్తూ అభినందించారు.

బళ్లారి ఆప్ అభ్యర్థిగా ఎర్రిస్వామి

- సిరుగుప్పకు లోకేష్‌నాయక్..... ప్రకటించిన నాయకులు

పత్రికాగోష్ఠిలో మాట్లాడుతున్న ఆమ్ ఆద్మి పార్టీ నాయకులు

బళ్లారి, ఏప్రిల్ 01, ప్రభాతవార్త ; మే 10న జరిగే కర్ణాటక విధానసభ ఎన్నికల్లో బళ్లారి సిటీ నియోజక వర్గం నుంచి కె.ఎర్రిస్వామి, సిరుగుప్ప నియోజ కవర్గానికి లోకేష్ నాయక్‌లను పార్టీ అభ్యర్థులుగా ప్రకటించిందని ఆమ్ ఆద్మి పార్టీ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్ తెలిపారు. బళ్లారిలో పత్రికాగోష్ఠిలో మాట్లాడిన ఆయన ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కర్ణాటకలో ఆప్ అభ్యర్థుల పరంగా ఎన్నికల ప్రచారానికి వచ్చే అవకాశం ఉన్నదన్నారు. నీతి, నిజాయితీగా సేవలందించే పార్టీగా ఆమ్ ఆద్మి పార్టీ గుర్తింపు ఉన్నదని, ఈ పార్టీలో అభ్యర్థులుగా పోటీ చేసి గెలుపొంది ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో ఉన్నట్లు బళ్లారి అభ్యర్థి ఎర్రిస్వామి, లోకేష్‌నాయక్‌లు విలేకరులకు తెలిపారు. కుక్కర్‌లు, చీరలు ఎవరు పంచినా మేము ఎవరికీ ఎటువంటి కానుకలు ఇవ్వలేదని, అవినీతిరహితమైన పార్టీగా ఆమ్ ఆద్మి పార్టీ ఉన్నదని, స్వచ్ఛందంగా తాము ఈ పార్టీలో చేరి అభ్యర్థులుగా పోటీ చేస్తున్నట్లు వారు తెలిపారు. కేవలం పదో తరగతి వరకు చదివిన తామిద్దరు ప్రజల కష్టనష్టాలకు స్పందిస్తూ ఇప్పటికే అనేక సమస్యలపై పోరాటం జరిపినట్లు తెలిపారు. సిరుగుప్పలో రైస్‌మిల్లుల నుంచి వెలువడుతున్న కాలుష్యం నియంత్రణకు పోరాటం చేసినట్లు, కొన్ని సంవత్సరాలుగా నివసిస్తున్న సిరుగుప్ప తాలూకాలో కొంతమంది ప్రజలకు పక్కా ఇళ్ల పట్టాలను ప్రభుత్వం నుంచి మంజూరు చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. పార్టీ అభ్యర్థుల గెలుపుకు ఆమ్ ఆద్మి పార్టీ కార్యకర్తలు శ్రమిస్తారని పత్రికాగోష్ఠిలో అధ్యక్షుడు కిరణ్‌కుమార్ చెప్పారు. ఈ సందర్భంలో పార్టీ నాయకులు పంపన్నగౌడ, ఖలందర్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెను పరామర్శించిన సంగా సుధాకర్

మాజీ మంత్రి పల్లెతో సంగాసుధాకర్

పుట్టపర్తిటౌన్, ఏప్రిల్ 01, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయ కర్త, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిని తెలుగు దేశం పార్టీనాయకులు సంగా సుధాకర్ పరామర్శించారు. శనివారం ఉదయం సత్యమ్మదేవాలయం వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులపై వైకాపా నాయకులు దాడులు చేయగా, స్పందించిన సంగాసుధాకర్ పుట్టపర్తిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉన్న పల్లె రఘునాథ్ రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా సంగాసుధాకర్‌కు పల్లె ఉదయం జరిగిన సంఘటన గురించి వివరించారు. వైఎస్ఆర్ పార్టీ దౌర్జన్యకాండను సంగాసుధాకర్ ఖండించారు. ఈ సందర్భంగా సంగా సుధాకర్ వెంట టిడిపి నాయకులు కురుబ కృష్ణమూర్తి, సంగా ప్రసాద్, క్యాంటీన్ రవి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు

-మండల తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్

సౌకర్యాలను పరిశీలిస్తున్న తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్, డీటీ టి.గురుప్రసాద్, ఎంఈఓ హెచ్.ఈశ్వరప్ప తదితరులు

ఉరవకొండ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : ఈనెల 3వ తేదీ నుండి ప్రారంభమై 15వ తేదీ వరకు జరుగనున్న 10వ తరగతి ప్రధాన పరీక్షలను రాస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతోందని మండల తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్ అన్నారు. శనివారం ఆయన డిప్యూటీ తహశీల్దార్ టి.గురుప్రసాద్, మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప సిబ్బందితో కలిసి పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల, శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, ఏవీఆర్ హైస్కూల్ పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. గాలి వెలుతురు సరిగ్గా వచ్చే గదుల్లోనే విద్యార్థులు పరీక్షలు రాయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, ఫస్ట్ ఏయిడ్ కిట్లతో ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓలు నరసింహరాజు, పెన్నోబులేసు, ఉలిగన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో దూసుకెళుతున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల

-విలేఖరులతో కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాప్ అలీ

విలేఖరులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కె.అశ్రాప్ అలీ

ఉరవకొండ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అత్యంత ప్రగతి పథంలో దూసుకెళుతోందని ఆసక్తిగల విద్యార్థులు వివిధ కోర్సుల్లో చేరి తమ భవిశత్తుకు బంగారు బాట వేసుకోవాలని ప్రిన్సిపాల్ కె.అశ్రాప్ అలీ అన్నారు. శనివారం ఆయన కళాశాల ట్రిపుల్ యిఐయి శాఖాధిపతి వై.సురేష్‌బాబు, శిక్షణ, ప్రాంగణ నియామకాధికారి కె.అలీహాప్ హుసేన్, సివిల్ ఇంజనీరింగ్ శాఖాధిపతి డా॥ఎన్.సులోచనలతో కలిసి స్థానిక విలేఖరులతో మాట్లాడారు. విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్యతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని పాలీసెట్ ద్వారా అడ్మిట్ అయిన అందరికీ ఫీజు రీయంబర్స్‌మెంట్ సదుపాయం ఉంటుందన్నారు. అర్హత అనుభవం కల్గిన నిష్ణాతులైన అధ్యాపకులచే విద్యాభోదన జరుగుతుండటంవల్ల ప్రతి విద్యార్థికి పూర్తిస్థాయిలో 6 నెలల పారిశ్రామిక శిక్షణ లభ్యమవుతుందన్నారు. మానసిక ఒత్తిడిలేని విద్యాబోధన, రాష్ట్రస్థాయిలోని క్రీడా వారోత్సవాల్లో విద్యార్థులు పాల్గొనెలా చేయడం, హాస్టల్ వసతి కల్పించడం ఈ కళాశాల ప్రత్యేకతన్నారు. ఈ కళాశాలలో చదివిన ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశాలు కల్పించే నైతిక బాధ్యత తమపై ఉందని అనేక కంపెనీల ఇంటర్వ్యూ లకు సంసిద్ధత చేస్తున్నామన్నారు. మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడుతున్నాయని వివరించారు. ప్రతి పాలిటెక్నిక్‌లో ఏ.ఐ.సీ.టీ.ఈ మార్గదర్శకాలతో సిలబస్ రూపకల్పన జరిగిందన్నారు. తమ పాలిటెక్నిక్‌లో అధునాతన 4 డిజిటల్ తరగతులు, 1 వర్చ్యువల్ తరగతి గది, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ స్వీయ శిక్షణకు టెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అభివృద్ధి చెందుతున్న ప్రయోగశాలలు ఉన్నాయన్నారు. పాలిటెక్నిక్ కోర్సుల్లో చదివే అమ్మాయిలకు మెరిట్ ప్రాతిపధికంగా సంవత్సరానికి 50,000 రూపాయలు ప్రగతి స్కాలర్‌షిప్ ద్వారా అందజేస్తారని తెలిపారు. కళాశాలలో హుండాయ్ స్టీల్స్ అనంతపురం ప్రైవేటు లిమిటెడ్ వారి సౌజన్యంతో డిజిటల్ లైబ్రరీను ఏర్పాటు చేశామని, విషయ పరిజ్ఞానం, బాగా అర్థం చేసుకోవడానికి విద్యార్థులకు పరిశ్రమల సందర్శనకు తీసుకెళ్లడం జరుగుతుందని ప్రిన్సిపాల్ కె.అశ్రాప్ అలీ వివరించారు.

యువనేతకు జన నీరాజనం

వృద్ధురాలితో ముచ్చటిస్తున్న నారా లోకేష్

మొదటి పేజి తరావాయి...ఆయన విమర్శలు చేశారు. టిడ్కో ఇళ్ళ నిర్మాణంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తోందని విమర్శించారు. నిరుపయోగంగా ఉన్న టిడ్కో ఇళ్ళను సెల్పీ తీసుకున్నారు. అనంతరం ఇందిరమ్మ కాలనీ వద్ద చేనేత కార్మికులతో మాటామంతి నిర్వహించారు. చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను కార్మికులు లోకేష్‌కు వివరించారు. పెట్టుబడిపెరిగి గిట్టుబాటు ధర దక్కని ఈ పరిశ్రమ ద్వారా ఉపాధి పొందలేకపోతున్నామని వాపోయారు. చేనేత కార్మికుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో సంక్షోభంలో కూరుకుపోయిన చేనేత పరిశ్రమను ఆదుకోవాలని వారు లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. లోపభూయిష్టమైన నిబంధనలతో చేనేత కార్మికులకు చేనేత పథకాలు అందకుండా చేస్తున్నారని నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యక శ్రద్ధ చూపుతామని ఆయన బరోసా ఇచ్చారు. వైఎస్ఆర్ సర్కిల్ నందు పోతులనాగేపల్లి గ్రామ పంచాయతీకి చెందిన గొర్రెల కాపర్లు లోకేష్‌ను కలిసి గొర్రెపిల్లతో పాటు కంబళిని బహూకరించారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. భోజన విరామ సమయం అనంతరం పాదయాత్ర ప్రారంభం అయ్యింది. ఆర్‌టిసి బస్టాండు సమీపంలో కాపులను కలుసుకుని మాట్లాడారు. బలిజల సమస్యల తో కూడిన వినతి పత్రం అందజేశారు. వారి భవిష్యత్తుకు బరోసా ఇస్తూ ఆయన హామీ ఇచ్చారు. కన్యకాపరమేశ్వరీ అమ్మవారి శాలలో పూజలు నిర్వ హించిన లోకేష్ ఆర్యవైశ్యులతో బేటీ అయ్యారు. వారి సమస్యలను ఆరాతీ సిన లోకేష్, ఎన్నికల్లో తమను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం కదిరి రైల్వే గేటు మీదుగా సాగిన యాత్ర సిఎన్‌బి కళ్యాణమండపం సమీపంలోని విడిది కేంద్రానికి చేరుకున్నారు. ఈ నాటి యాత్రలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో వచ్చిన టిడిపి నాయకులతో పాటు అనంతపురం ఉమ్మడి జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మవరం నియోజకవర్గ సరిహద్దులో జనసంద్రం

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

గేట్స్‌లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : నేటి సమాజంలో విద్యార్థు లు లక్ష్యసాధన దిశగా విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని గేట్స్ కాళాశాల చైర్మన్ గజ్జల రఘునాథరెడ్డి, కరస్పాండెంట్ వికె పద్మావతిలు ఆకాంక్షించారు. గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం 22వ వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపకులు వికె సుధీర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సెమిస్టర్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదు బహుమతులు అందచేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వికె వాణి, ప్రిన్సిపాల్ శాంతి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైలుకిందపడి వ్యక్తి ఆత్మహత్య

రైలుకిందపడి వ్యక్తి మృతి చెందిన దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : పట్టణంలోని పత్తికొండ రైల్వేట్రాక్‌పై శనివారం గుర్తుతెలియని వ్యక్తి రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా మృతుని వివరాలు తెలియరాలేదు. మృతునికి దాదాపు 25 నుండి 30 సంవత్సరాల వయసు ఉంటుంది. మృతుడు జీన్స్‌ప్యాంట్, బనియన్ ధరించి వున్నాడు. ఈ సంఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం

కనగానపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : కనగానపల్లి ఏప్రిల్ ఒకటి ఈ నెల మూడో తేదీ సోమవారం నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతాయని మండల విద్యాశాఖ అధికారి అరుణమ్మ తెలిపారు. మండల వ్యాప్తంగా 8 ప్రభుత్వ, ఒకప్రైవేట్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 372మంది విద్యార్థులు పరీక్షలురాయనున్నారని అలాగే సప్లిమెంటరీ పరీక్షలు 46 మంది విద్యార్థిని, విద్యార్థులు వ్రాయనున్నారని మండల కేంద్రంలో ఈ పబ్లిక్ పరీక్షలు జరగనుండగా జడ్పి హై స్కూల్‌లో 110 మంది విద్యార్థిని,విద్యార్థులు అలాగే మోడల్‌స్కూల్లో 262మంది విద్యార్థిని, విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు వ్రాయునట్లు ఎంఈఓ అరుణమ్మ తెలిపారు.

ఆధారాలతో నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

– డిఎస్‌పి టి.డి.యశ్వంత్

విలేకరులతో మాట్లాడుతున్న డిఎస్‌పి టి.డి.యశ్వంత్

పుట్టపర్తిటౌన్, ఏప్రిల్ 01, ప్రభాతవార్త : ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో శనివారం ఉదయం జరిగిన సంఘటనలకు సంబంధించి శాంతి భద్రతలకు విఘాతం క

అభివృద్ధి సంక్షేమమే సీఎం జగనన్న లక్ష్యం

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 1 ప్రభాతవార్త

సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

అభివృద్ధి సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. శనివారం బుక్కరాయ సముద్రం పంచాయితీ పరిధిలోని సచివాలయం 3 పరిధిలోని కెవియస్‌నగర్, వీర భద్రకాలని, ఐలమ్మ కాలని, గిరిప్రసాద్‌నగర్, దక్షణమూర్తినగర్ కాలనిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే ఇంటింటిని తిరుగుతూ సంక్షేమ పథకాల లబ్ది స్థానిక సమస్యల పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లడుతు రాజకీ యాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సచివాలయం వ్యవస్థను దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వైసిపి మండల ఇన్‌చార్జి ఆలూరి రమణరెడ్డి, ఎంపిపి సునీత, జడ్పిటీసీ నీలం భాస్కర్, సర్పంచు పార్వతి, వైస్ సర్పంచు వరలక్ష్మి, అనంతసాగం సర్పంచు సూర్యనారాయణ(సూరి), ఎంపిటీసీ వెంకటలక్ష్మి, తహశీల్దార్ మోహన్ కుమార్, ఎంపిడిఓ తేజోత్స్న, వైసిపి నాయకులు పూలనారాయణస్వామి, ముత్యాలుశీనా, పురుషోత్తం, చంద్ర మోహన్, మనేరికొండమ్మ, కన్వీనర్ నరేష్, జెఎసి కన్వీనర్ బయపరెడ్డి, హౌసింగ్ఎఇ రాజశేఖర్‌రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ దనలక్ష్మి, వైసిపినాయకులు లక్ష్మినారాయణ, రంగా, జంతులూరు రామ్మోహన్‌రెడ్డి, శేషానందరెడ్డి, డీలర్లు భాస్కర్, సత్తి రాజరెడ్డి, వివిద శాఖల అదికారులు, వైసిపి నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు పాల్గొన్నారు.

మతి స్థిమితంలేని బాలుడి ఆచూకీ తెలుసుకున్న నాలుగో పట్టణ పోలీసులు

- అతి తక్కువ సమయంలోనే బాలుడిని గుర్తించి తల్లికి అప్పగించిన పోలీసులు
- మతిస్థిమితం లేని వారు తప్పిపోతే గుర్తు పట్టేలా వినూత్న ఆలోచన చేసిన సిఐ జాకీర్ హుస్సేన్ ఖాన్

అనంతపురం క్రైం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

బాలుడిని తల్లికి అప్పగిస్తున్న పోలీసులు

అనంతపురం నగరంలోని సాయినగర్ మొదటి క్రాస్‌కు చెందిన బండారి రవీంద్ర, బండారి లక్ష్మి దంపతులు, రవీంద్ర ఇటీవల కరోనాతో మృతి చెందాడు. వీరికి నలుగురు పిల్లలు, వీరిలో మానేష్ అనే 15 ఏళ్ల బాలుడికి మతిస్థిమితం లేదు (బుద్ధిమాంద్యుడు). రామ్ నగర్‌లోని వికాస విహార మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలు చదువుతున్నాడు. నిన్నటి రోజున పాఠశాల నుంచి వెళ్లిపోయాడు. గతంలోనూ ఇలా వెళ్లిపోయి రైల్వే స్టేషన్‌లో దాదాపు 23 సార్లు రైలు పెట్టెలలో మారుతూ వెళ్లిపోయాడు. గతంలోనూ పోలీసుల సహాయంతో బాలుడిని కనుగొన్నారు. నిన్నటి రోజున స్కూల్ నుంచి బాబు ఎటో వెళ్లిపోయాడని కనిపించడం లేదని తన తల్లి లక్ష్మి నాలుగో పట్టణపోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు స్వీకరించిన నాలుగో పట్టణ సిఐ జాకీర్ హుస్సేన్ ఖాన్ వెంటనే బ్లూ కోట్స్ పోలీసులకు, అన్ని స్టేషన్లకు సమాచారం అందించారు. సోషల్ మీడియాలోనూ బాలుడి ఆచూకీ తెలపాలని సమాచారం పంపారు. సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకున్న రాజీవ్ కాలనీ పంచాయితీ ఉప సర్పంచు మసూద్ వలి మహదేవ్ నగర్‌లో బాలుడు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే మూడో పట్టణ పోలీసు స్టేషన్ సిఐ కత్తి శ్రీనివాసులకి సమాచారం తెలిపారు. దీంతో సిఐ కత్తి శ్రీనివాసులు వెంటనే నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్ సిఐ జాకీర్ హుస్సేన్ ఖాన్‌కు సమాచార తెలిపి, ఇద్దరు కానిస్టేబుళ్ల పెళ్లి బాలుడిని స్టేషన్‌కు తీసుకువచ్చారు. సాయంత్రం 6 గటల సమయంలో బాలుడి తల్లి లక్ష్మి ఫజర్యాదు చేస్తే తక్కువ వ్యవధిలోనే బాలుడి ఆచూకీని సామాజిక మాధ్యమాల సహాయంతో కనుగొని అబ్బాయి తల్లి అయినా లక్ష్మికి అప్పగించారు. బాలుడి ఆచూకీ కనుక్కోవడంలో ప్రత్యేక చొరవ చూపిన అనంతపురం నాలుగో పట్టణ ఇన్స్‌పెక్టర్ పిజాకీ హుస్సేన్‌ఖాన్‌కి, వారి సిబ్బందికి, అనంతపుంర మూడో పట్టణ పోలీస్‌స్టేషణ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ కత్తి శ్రీనివాసులుకి, వారి సిబ్బందికి, రాజీవ్ కాలనీ పంచాయితీ ఉప సర్పంచు మసూద్ అలీకి ప్రజలు, జిల్లా ఎస్పీ పక్కీరప్ప అభినందించారు. ఈసందర్భంగా నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ జాకీర్ హుస్సేన్ ఖాన్ మాట్లాడుతూ.. మతిస్థిమితం లేని, బుద్ధిమాంధ్య పిల్లలకు చేతిపైన పచ్చబొట్టు లాంటి ఫోన్ నెంబర్, తల్లి పేరు ప్రతి ఒక్కరూ ఉండేలా చూసుకోవాలని, ఈ వినూత్న ఆలోచన బాగుంటుందని చెప్పారు. ఇలాంటి పిల్లలు తప్పిపోయినప్పుడు వారిని తోటి ప్రయాణికులు లేదా ప్రజలు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. మతిస్థిమితం లేని బుద్ధి మాంధ్య పిల్లల తల్లిదండ్రులు ఈ ఆలోచనచేసి పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన కోరారు.

పాదయాత్రకు భారీగా తరలిన తెలుగు తమ్ముళ్ళు

పాదయాత్రలో పాల్గొన్న ఆత్మకూరు నాయకులు,కార్యకర్తలు

ఆత్మకూరు ఏప్రిల్ 1 ప్రభాతవార్త

యువగళం పాదయాత్రలలో పాల్గొనేందుకు శనివారం ఆత్మకూరు టీడీపీ వాల్మీకి,బోయ సాధికార ఫెడరేషన్ కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు గుజ్జల ఓబుళపతి,మాజీ మండల కన్వీనర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీగా ఎత్తున తరలివెళ్ళారు.రాప్తాడు నియోజవర్గం ప్యాదిండి గ్రామం నుంచి రెండవ రోజు ధర్మవరం నియోజకవర్గంలోకి పాదయాత్ర వెళ్లుతుంది,దీంతో రాప్తాడు నియోజవర్గ టిడిపి కార్యకర్తలు పాదయాత్ర విజయవంతం చేయడానికి ఆత్మకూరు మండలం నుండి వెళ్ళి సంఘీభావం తెలియజేశారు.ఈ పాదయాత్రలో తెదేపా నాయకులు మండల కన్వీనర్ శ్రీనివాసులు,మాజీ వైఎస్ ఎంపిపి పిల్లల ప్రతాప్,గుజ్జల అక్కులన్న,చెన్నమ్మ,పెద్దలక్ష్మమ్మ,కొత్తపల్లి వెంకటేసు,మెకానిక్ మహేష్,గ్రామ కమిటీ సభ్యులు బొమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న ముంటిమడుగు కేశవరెడ్డి

గార్లదిన్నె, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల సిరివరం గ్రామంలో నివాసముంటున్న శంకర్ అమ్మ సుంకమ్మ ఆరోగ్యం బాగాలేనందున మెరుగైన వైద్యం కోసం రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు శింగనమల నియోజకవర్గం టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరుపేదకుటుంబాలకు ఆర్థిక సాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎంపిటిసి సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నడిమివంక ఆక్రమణలపై సమగ్ర సర్వే చేపట్టండి

- మేయర్ మహ్మద్ వసీం

మాట్లాడుతున్న మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

నగరంలోని నడిమివంక ఆక్రమణలపై సమగ్ర సర్వే చేపట్టాలని అధికారులకు నగర మేయర్ మహ్మద్ వసీం సూచించారు. నగరంలోని నడిమివంక సర్వే నెంబర్ 125లో ఆక్రమాలపై కార్పోరేటర్ శ్రీనివాసులు ఇటీవల కౌన్సిల్ సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. దీనిపై స్పందించిన మేయర్ వీసం ఆక్రమనలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. దీంతో శనివారం టౌన్‌ప్లానింగ్ అధికారులు సర్వేయర్‌తో కలిసి అత్యాధునిక రోవర్ సహాయంతో సర్వేను చేపట్టారు. మేయర్ వసీం సర్వే జరుగుతున్న తీరును స్వయంగా పరిశీలించారు. నడిమి వంక ఆక్రమణల వల్ల ఇటీవల భారీగా వర్షపు నీరు నగరంలోని పలు కాలనీలకు ముంచెత్తిందని, భవిష్యత్తులో ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా ఆక్రమణలను పూర్తిగా తొలగించాలని నగర మేయర్ మహ్మద్ వసీం అధికారులను ఆదేశించారు. నడిమి వంక ఆక్రమణలను పూర్తిగా తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు శ్రీనివాసులు, అనిల్‌కుమార్‌రెడ్డి, నాయకులు ఖాజా, సర్వేయర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజల సమస్యలను పరిష్కరించాలని పాలక, ప్రతిపక్షాలకు విన్నపం

- ఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు డా.పోతుల నాగరాజు

అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో

మాట్లాడుతున్న ఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు డా.పోతుల నాగరాజు

రాష్ట్రంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కానీ అధికార, ప్రతిపక్ష పార్టీలు కేవలం అధికారంలోకి ఎలా రావాలనే ఆలోచనలు చేస్తున్నారు. వీటి కోసం ఒకర్ని మరొకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు, అసలైన సమస్యలను ప్రస్తావన చేయడం లేదు. ఇది ఒక రకమైన రాజకీయము అంతే. ఇప్పటికే తొమ్మిది సంవతసర్రాలు అయినా రాష్ట్రానికి రాజధాని లేదు. అయినా దీని మీద ఏ పార్టీ వారు మాట్లాడరు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరిగిపోతున్న మాట్లాడే పార్టీ లేదు, సామాన్య ప్రజల నడ్డి విరిగే విధంగా అన్ని రకాల ధరలు పెంచుతూ పోతున్నా ఏ పార్టీ కూడా ఖండించాలని ఆలోచన చేయడం లేదు. ముఖ్యంగా రాయలసీమ అభివృద్ధి కోసం ఎలాంటి కార్యచరణ ప్రణాళిక లేదు, రాయలసీమ జిల్లాల్లో లక్షల కోట్ల రూపాయల విలువైన సహజ వనరులు ఉన్నా, వీటిని కొల్లగొట్టడానికే అధికారంలోకి రావడం జరుగుతుంది తప్పా, ఈ ప్రాంత ప్రజలను, నిరుద్యోగ యువతను రైతులను, కార్మికులను ఆదుకోవాలని చిత్తశుద్ధి లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో ఉన్న అధ్యాపకుల పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పోరేషన్‌లకు నిధులను కేటాయించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం ఖర్చు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులను, ముఖ్య నేతలను కలసి విన్నవించాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు పోతుల నాగరాజు నిర్ణయం తీసుకున్నారు.

పరిశోధనలు ఎప్పటికప్పుడు కొత్తపుంతలు తొక్కుతుండాలి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

పరిశోధన సమీక్షను పరిశీలిస్తున్న విసి రంగ జనార్ధన్

విద్యార్థుల పరిశోధనలు ఎప్పటికప్పుడు కొత్త పుంతలు తొక్కుతుండాలని జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్ సూచించారు. జెఎన్‌టియుఏ రీసెర్చ్ డెవలప్ మెంట్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో శనివారం 26వ పరిశోధన సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జెఎన్ టియు విసి రంగ జనార్ధన్ పాల్గొని వివిధ విభాగాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి మూడు నెలలకోసారి పరిశోధన సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సమీక్షలో గత సమీక్ష సమావేశానికి ఈ సమీక్ష సమావేశానికి పరిశోధన విద్యార్థులు వర్క్ డెవలప్‌మెంట్‌ను సమీక్షించడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా పలు విభాగాలను సందర్శించి పరిశోధన విద్యారులకు విసి రంగ జనార్ధన్ పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో పలువురు డైరెక్టర్లు, ఆయా విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

టీచర్లను అవమానించే చర్యలు ఆపాలి : అప్పుస్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మాట్లాడుతున్న అప్పుస్ నాయకులు

గత సంవత్సరం జరిగిన పదవ తరగతి పరీక్షలలో తప్పులు చేసిన టీచర్లను సస్పెండ్ చేయడం, ఇంక్రిమెంట్ కట్ చేయడం, వారిపై కేసులు పెట్టడం లాంటి పనిష్‌మెంట్లు ఇవ్వడం జరిగిందని ఇప్పుడు మరలా వారిని ప్రస్తుత 10వ తరగతి పరీక్షల సమయంలో తహశీల్దారు కార్యాలయంలో ఉంచుతామని నిర్ణయించడాన్ని ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ప్రతి ఉపాధ్యా లోకాన్ని అవమానించే విధంగా ఉందని ఇది ఎంత మాత్రం ఆమోద యోగ్యమైన చర్య కాదని ప్రభుత్వం వెంటనే తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ఉపాధ్యాయ సంఘం (అప్పుస్) అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో కోరడం జరిగింది. అలాగే ఒక నేరానికి రెండు సార్లు శిక్ష విధజంచ రాదని విన్నవిస్తూ ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కడపల మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మండల ఎంపిపి, వైసిపి నాయకులు

నల్లచెరువు, ఏప్రిల్ 01, ప్రభాతవార్త:

కదిరి మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నల్లచెరువు మండల ఎంపిపి రమణారెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, రాష్ట్ర బిసి స్టేట్ డైరెక్టర్ ఏ.దశరథనాయుడు, ఏ. లక్ష్మిపతినాయుడు, ఉత్తన్న, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు కదిరి మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డి నివాసానికి వెళ్ళి జన్మధిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

ప్రభుత్వం నుంచి సాయం అందే విధంగా చూస్తాం

- మాజీ సైనిక సంఘం నేతలు

రైతు మీనుగ సంజీవ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా కూడేరు మండలం కలగల్ల గ్రామంలో మీనుగ సంజీవ అనే రైతు వ్యవసాయంలో టమాటా, మిర్చి, వేరుశనగ లాంటి పంటలు వేసి పంటలు బాగా పండినప్పటికీ గిట్టుబాటు ధర రాక వరుస నష్టాలతో వ్యవసాయం కోసం చేసిన అప్పులు తీర్చలేక చిన్న వయస్సులోనే మానసికంగా కృంగి పోయి ఆత్మహత్య చేసుకున్న దళిత రైతు మీనుగ సంజీవ కుటుంబాన్ని ఆదివారం అనంతపురం జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు వికె.రంగారెడ్డి నాయకత్వంలో కలగల్ల గ్రామంలో పరామర్శించడం జరిగింది. వికె రంగారెడ్డి మాట్లాడుతూ.. బాధిత కుటుంబాన్ని వెంటనే ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుని ఆర్థిక సాయం అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. బాధితునికి ఇద్దరు ఆడ పిల్లలు, భార్య గర్భవతిగా ఉండడం చూసి చలించిన వికె రంగారెడ్డి ఐదు సంవత్సరాల ఆమె పెద్ద కూతురిని విద్యా పరమైన త్తతకు తీసుకుని మంచి రెసిడెన్షియల్ స్కూలులో అన్ని ఖర్చులు భరిస్తూ పదవ తరగతి వరకు చదివించడానికి ముందుకు రావడం హర్షించ దగ్గ విషయం. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు మాట్లాడుతూ.. ఆత్మమత్య చేసుకున్న రైతు కుటుంబానికి జరిగినట్లు భవిష్యత్తులో ఇతర రైతులకు ఇలాంటి సంఘటనలు జరగకుండా అవగాహన కార్యక్రమాలను గ్రామస్థాయిలో అధికారులు నిర్వహించాలన్నారు. కెప్టెన్ షేకన్న ఆధ్వర్యంలో 20వేలు అందజేశారు. ఇతరులు సాయం అందించాలని వివరాలకు ఎస్‌బిఐ బ్యాంకు అకౌంట్ నెంబర్ 20432629256లో జమా చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి ఫోన్ నెంబర్ 9347671796 తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా మాజీ సైనిక సంఘ ప్రధాన కార్యదర్శి కెప్టెన్ ఉమా మహేశ్వరరావు ట్రెజరర్ తిమ్మారెడ్డి, కలగల్ల సిపిఎం నాయకులు చంద్రాయుడు, గ్రామ మహిళ నాయకురాలు జయమ్మ, కలగల్ల గ్రామ ప్రజలతోపాటు మాజీ సైనికులు ఆర్‌ఎస్.నాగరాజు, అబ్దుల్‌ఖాదర్, నరసింహులు, రంగారెడ్డి, గొల్ల ఈశ్వరయ్య, సయ్యద్ కాజా మొహిద్దీన్, బి.ఎ.హుస్సేన్, వై.ప్రసాద్, సిద్దన్న, ఏకె.మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పుష్కర పోస్టర్ ఆవిష్కరించిన విశాఖ పీటాధిపతి

అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రతి నది పురస్కారాలలో వలే ఈ సంవత్సరం గంగానది పుష్కరాలలో సాయి ట్రస్టు శ్రీ శివమణి కంట అన్నదాన చారిటబుల్ ట్రస్టు సహకారంతో హరిద్వార్‌లో హరికపుడి గంగా మహా సభలో (ప్రభుత్వ అనుమతితో) ఈ నెల 22వ తేది నుంచి మే 3వ తేది వరకు పుష్కర భక్తులకు నారాయణ సేవ (అన్న సంతర్పణ) నిర్వహిస్తున్నామని సాయిట్రస్టు అధ్యక్షులు విజయసాయి కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను విశాక శారద పీటం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపనందేంద్ర సరస్వతి మహా స్వామి వారు, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొట్టు సత్యనారాయణ, మాజీ రాష్ట్ర దేవాదాయ శాఖ వెంపల్లి శ్రీనివాస్, ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్, రాష్ట్ర దేవాదాయ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామిజి మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రదేశ్‌లోని అనంతపురంలోని సాయిట్రస్టు సేవలో ముందుంటుందని పుష్కరాలలో అన్న ప్రసాద వితరణ అభినందించ దగ్గ విషయమని విజయవంతం కావాలని మంగళ శాసనము చేశారు. గంగా నది పుష్కరాలు అత్యంత విశేషము అని జీవ నదులలో గంగానది మొదటి స్థానం అని పుష్కరాలలో పితృ కర్మలు తప్పకుండా నిర్వహించాలి అని, అన్నదానం విశేష ఫలితం ఇస్తుందని స్వామిజి అన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన జ్వాలాపురం శ్రీకాంత్‌కు సాయిట్రస్టు తరుపున ట్రస్టు అధ్యక్షులు విజయసాయి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

శానిటరీ న్యాప్‌కిన్స్ పంపిణీ

శానిటరీ న్యాప్‌కిన్స్‌ను పంపిణీ చేసిన దృశ్యం

అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో

హైదరాబాద్‌కు చెందిన లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ సంస్థ డైరెక్టర్ మలగ పెళ్లి సవిత శనివారం అనంతపురంలోని భరతమాత పాఠశాలలో అమ్మాయిలకు శానిటరీ న్యాప్‌కిన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె శరీర భద్రత, మానసిక ఆరోగ్యం, ఆత్మరక్షణ అంశాలపై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థల వాలెంటీర్‌లు కరుణ, జ్యోత్స్న, అక్షయ, సందీపిక, భాను, అశ్రీతలు పాల్గొన్నారు.

ఇన్‌ట్సో ఒలంపియాడ్ సెకండ్ లెవ్‌లో

శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి

ఇన్‌ట్సో ఒలంపియాడ్‌లో గెలుపొందిన విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

ఇన్‌ట్సో ఒలంపియాడ్ రెండు లెవెల్లో అనంతపురం జోన్‌కి చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు అత్యధిక గ్రాండ్ ప్రైజ్‌లో, గోల్డ్ మెడల్స్, కాంపోలేషన్ ప్రైజులు, మెరిట్ సర్టిఫికెట్స్ గెలుచుకున్నారని ఎజిఎం సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా స్తానిక కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైతన్య పాఠశాలలో సిఅండ్ఎం క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎజిఎం సుబ్బారెడ్డి హాజరై విద్యార్థులకి మిఠాయిలు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురం-1 బ్రాంచ్‌కి చెందిన కె.హేమంత్ వెంకట సాయి(5వ తరగతి)కి అనంతపుంర 5 బ్రాంచ్‌కి చెందిన ప్రణీత (8వ తరగతి)కి అనంతపురం 6కి చెందిన సాయి చరణ్ వర్షిత్‌కి సిబిఎస్ఈ బ్రాంచ్‌కి చెందిన లక్షిత్(8వ తరగతి)లు గ్రాండ్ ప్రైజులు గెలచుకున్నారని. మొత్తంగా 4155 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధజంచారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథ్, తభసుమ్, కలందర్, షామీనాఖాన్, డీన్లు శ్రీనివాస్‌రెడ్డి, సిరాజుద్దీన్, రిషిభలా, అప్పల నాయుడు, రవికుమార్, అప్పలరెడ్డి, ఎంఎస్ఎన్ సత్యనారాయణ, చంద్రమోహన్, గంగాధర్, చంద్రమోహన్, అరుణ్‌కిరణ్, సతీష్, ఓబిరెడ్డి, కరీముల్లా, దరియా వలి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపకులపతి నివాసంలోనే మృత్యుంజయ హోమం

ఎస్కేయూ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం ఉద్యోగులు ఏప్రిల్ 2 నుంచి జరగబోయే మహా మృత్యుంజయ హోమము విశ్వవిద్యాలయ ఉద్యోగుల కోరిక మేరకు ఉపకులపతి నివాసం హోమం జరుపబడును కావున ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో హాజరై ఉదయం 9 గంటలకు సంకల్పము చేసుకుని తదుపరి విధులకు హాజరై, మధ్యాహ్నం 1 పిఎం గంటలకు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి దేవుని కృపకు పాత్రులు కాగలరని తరువాత విధిగా వారివారి విధులకు హాజరు కావలెనని బోధనేతర ఉద్యోగులు, హాస్టల్ ఉద్యోగులు, లైం స్కేల్, మినిమం స్కేల్ ఉద్యోగుల సంఘాలు ఒక ప్రకటన ద్వారా కోరారు.

యువగళం పాదయాత్రలో డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

పాదయాత్రలో నారా లోకేష్‌తో కలిసి నడుస్తున్న డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డా.పిఎం లక్ష్మిప్రసాద్

తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ గత 57 రోజుల నుంచి యువ గళం పేరుతో పాద యాత్ర చేస్తున్న విషం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో శ్రీ సత్య సాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో నారా లోకేష్ పాదయాత్రకు జనం బ్రహ్మరథం పట్టారు. రాప్తాడు నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి రామగిరి , కనగానపల్లి, అనంతపురం రూరల్, ఆత్మకూరు మండలం తదితర నియోజకవర్గాల నుంచి భారీ సంఖ్యలో టిడిపి శ్రేణులు ఉత్సాహంగా నారా లోకేష్ పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ పాదయాత్రలో డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డా.పిఎం లక్ష్మిప్రసాద్, నారా లోకేష్ వెంట పాదయాత్రలో పాల్గొన్నారు. నారా లోకేష్‌తో అనంతపురం ఉమ్మడి జిల్లాలో తెలుగుదేశం పార్టీ స్థితిగతుల గురించి పార్టీ బలోపేతం గురించి చర్చించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి జిల్లాలో 14 స్తానాలు గెలిచే విధంగా అందరూ కృషి చేయాలని సూచించారు. వైకాపా వైఫల్యాలను ప్రజల్లోకి వెళ్లి ఎండగట్టాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పిఎం లక్ష్మిప్రసాద్ పాదయాత్రలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ.. నారా లోకేష్ పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి ఒక తెలుగుదేశంపార్టీతోనే సాధ్యమని అభివృద్ధి సంక్షేమం జరగాలంటే నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి పథంలో పరిగెడుతుందని అలాంటి నాయకుడిని తిరిగి ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

సభాస్థలం పరిశీలించిన కేశవరెడ్డి

సభ స్థలాన్ని పరిశీలిస్తున్న ముంటిమడుగు కేవరెడ్డి

గార్లదిన్నె, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల కేంద్రంలో యువనాయకుడు నారా లోకేష్ యువగళం పాదయాత్ర సభాస్థలిని, బస చేసి ప్రాంతాలను, రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న శింగమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్య

04ATP13_04ATP13.qxd 01-04-2023 PM 11:13 Page 1

నారా లోకేష్ పాదయాత్ర ప్రభంజనంలా కొనసాగుతోంది..!

- 5,6 తేదీల్లో నియోజకవర్గంలోని కూడేరు మండలంలో పాదయాత్ర

- జయప్రదం చేద్దామని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ పిలుపు

ఉరవకొండలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రోజు రోజుకు ప్రభంజనం లా కొనసాగుతోంది వేలాది మంది ఆయన అడుగులో అడుగేస్తూ ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర నిర్వహణ సన్నద్ధతపై శనివారం ఎమ్మెల్యే పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఈనెల 5,6వ తేదీల్లో నారాలోకేష్ పాదయాత్ర కూడేరు మండలంలో జరుగుతుందని, ఒక బహిరంగ సభలో ఆయన మాట్లాడుతారన్నారు. పాదయాత్రలో నారా లోకేష్ ప్రతిరోజూ 10 నుండి 12 కిలోమీటర్ల వరకు నడుస్తూ ప్రజలతో సమేకమవుతున్నారని నియోజకవర్గం లో జరిగే పాదయాత్రకు గ్రామ గ్రామాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం తమదేనని ధీమాల్లోవున్న అధికార వైసీపీకు దిమ్మదిరిగేలా టీడీపీ ప్రతి కార్యకర్త తానే అభ్యర్థినని భావించి పట్టభద్రులను చైతన్యపర్చి చరిత్రను తిరగరాస్తూ పార్టీ బలపర్చిన అభ్యర్థి భూమి రెడ్డి రామగోపాల్‌రెడ్డిను అఖండ మెజార్టీతో విజయాన్ని అందించి పెట్టారన్నారు. అదే జోష్‌తో నారా లోకేష్ పాదయాత్రలోనూ పాల్గొనాలని రూట్ మ్యాప్‌ను అధికారికంగా విడుదల చేస్తామని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్‌చౌదరి, రేగటి నాగరాజు, విజయభాస్కర్, మోపిడి గోవిందు, మారెయ్య, నూతేటి వెంకటేశ్వర్లు, వి.సుంకరత్నమ్మ, మాదినేనిరామాంజినేయులు, దేవినేని పురుషోత్తం, యర్రగుంట్ల వెంకటేష్, నర్రా కేశన్న, యేళ్ల తిమ్మప్ప, నెట్టంరాంబాబు, గడేకల్లుభీమలింగ, పెద్దముష్టూరు బోస్, చాబాల ఎర్రిస్వామి, నాగభూషణ ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, కూడేరు, బెలుగుప్ప మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హాజరైన ముఖ్య నాయకులు, కార్యకర్తలు

మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

-వైఎస్ఆర్ ఆసరాతో మహిళల్లో రెట్టింపు అయిన ఆత్మవిశ్వాసం -ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

చెక్కు అందచేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

యల్లనూరు, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం వైసిపి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, వైఎస్ఆర్ ఆసరా కార్య క్రమం ద్వారా డా క్రా సంఘాల మహిళల్లో ఆత్మవిశ్వాసం రెట్టింపు అయిందని శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో వైఎస్ఆర్ ఆసరా 3వ విడత కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్య సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారికి ముందుగా వెలుగు సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఎమ్మెల్యే జ్యోతిప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల పక్షపాతి వైసిపి ప్రభుత్వమని అక్కచెల్లెమ్మల జీవితాల్లో ఆర్థిక సామాజిక రాజకీయ చైతన్యాన్ని అన్ని విధాలుగా కృషి చేస్తూ అన్ని నామినేటెడ్ పోస్టుల్లో 50 శాతం మహిళలకు కేటాయించడం జగనన్నకే సాధ్యమవుతుందన్నారు. కావునా అందరం జగనన్నకు రుణపడి వుండాలని వచ్చే ఎన్నికల్లో కూడా జగనన్నను ముఖ్యమంత్రిగా ఎన్నుకునేందుకు ప్రతి ఒక్కరు తీర్పును అందించాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా మూడవ విడత మండలానికి చెందిన 588 సంఘాలకు 5880 మంది సభ్యులకు 5 కోట్ల 99 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చి త్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, ఎంపిఓ కొండన్న, ఎంపిపి గంగాదేవి, జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి, ఇఓఆర్‌డి విజయశేఖర్‌నాయుడు, ఎసి రాజ్యలక్ష్మి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ అశోక్‌కుమార్‌రెడ్డి, సచివాలయం మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు కిరణ్‌కుమార్, ఐకెపి ఎపిఎం ముత్యాలప్ప, సర్పంచులు పెద్ద ఓబులమ్మ, రామాంజులరెడ్డి, పెద్ద నాగరాజు, ఎంపిటిసి తిమూర్తి, వైకాపా నాయకులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సిఐ వేణుగోపాల్, ఎస్ఐ రామకృష్ణ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అప్పర్ భద్రా ప్రాజెక్టు నిర్మాణంతో ఏపికి తీవ్ర అన్యాయం..

మొదటి పేజి తరావాయి...విడుదల చేయడం హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో ప్రదాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టి వ్యవస్థలన్నింటినీ తుంగలో తొక్కుతున్నారని బిజెపి ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. ప్రజల ప్రయోజనాలను ఫణంగా పెట్టి దుర్మార్గంగా వ్యవహరిస్తున్న బిజెపి ప్రభుత్వం తీరును తీవ్రంగా తప్పు బడుతున్నామని అసహనం వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ది కోసమే బిజెపి ప్రభుత్వం తన నిరంకుశత్వాన్ని నిరూపించుకుంటోందని దీన్ని అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాల స్వార్థ రాజకీయాల వల్ల హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి, శ్రీశైలం డ్యాం ద్వారా రాయలసీమకు వచ్చే నీటికి ఇబ్బందులు ఎదురవుతాయని విచారం వ్యక్తం చేశారు. అంతేకాకుండా తుంగభద్రా నుంచి శ్రీశైలం డ్యాంకు వచ్చే అదనపు నీరు ఆగిపోయే ప్రమాదం ఉందన్నారు. దీంతో రాయలసీమ ప్రాంతం ఎడారి కాబోతోందన్న సంకేతాలు బలంగా కనిపిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టును గాలికి వదిలేసిందని కావలసిన నిధులు విడుదల చేయకపోగా ఉన్న నిధులను సైతం సక్రమంగా ఖర్చు చేయడం లేదని విరుచుకు పడ్డారు. రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు సత్వర నిర్మాణం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు అన్ని వర్గాల ప్రజలు సమాయత్తం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకుడు న్యాయవాది ఐదుకల్లు రవీంద్ర, ఎస్సీ, ఎస్టీ జేఏసి ఛైర్మన్ సాకే హరి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజారెడ్డ, శ్రీరాములు, రామకృష్ణ, నారాయణస్వామి, రమణ, కేశవరెడ్డి, రంగయ్య, లింగమయ్య, నాగార్జున, పెద్దయ్య, గోవిందప్ప, చెన్నప్ప యాదవ్, రాజేష్‌గౌడ్, పిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీరాములు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు కుళ్లాయిస్వామి, చిరంజీవి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ఆనంద్, సంతోష్‌కుమార్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి అల్లిపీరా, ప్రజా సంఘాల నాయకులు సిపిఐ జిల్లా సమితి సభ్యులు నగర కార్యవర్గ సభ్యులు సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రణరంగాన్ని తలపించిన పుట్టపర్తి

మొదటి పేజి తరావాయి...హనుమాన్ ఆలయం ముంగిట వదిలిన చెప్పులను పక్కనే ఉన్న టెంకాయలు,రాళ్ళతో ప్రత్యర్థి వర్గంపై దాడికి దిగారు. భగవాన్ సత్యసాయి బాబా అవతరించిన పవిత్ర పుణ్యక్షేత్రం పుట్టపర్తిలో రాజకీయం హై టెన్షన్ తలిపించింది. సత్యసాయి సన్నిధి పవిత్ర పుట్టపర్తిలో ఏదైతే జరగకూడదో అదే జరగడంతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నట్లు అయ్యింది. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పుట్టపర్తిలో అవినీతికి కేరాఫ్ అని పల్లె, మంత్రి, ప్రభుత్వ విప్‌గా 15 సంవత్సరాలు ఉండి కూడా చేసిన అభివృద్ధి శూన్యమని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిలు పరస్పరం విమర్శిచుకున్నారు. పుట్టపర్తి అభివృద్ధికి కృషి చేసింది తానంటే తానని ఇరువురూ పరస్పరం దూషణలకు దిగారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శ్రీసత్యసాయి జిల్లాలో తన యువగళం పాదయాత్ర మొదలు పెట్టినప్పటి నుండి పుట్టపర్తిలో రాజకీయం వేడెక్కి టెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ విషయాన్ని పోలీసు యంత్రాంగం సరిగా అంచనా వేయకపోవడంతో భగవాన్ సత్యసాయి బాబా వెలసిన పుట్టపర్తి ప్రశాంతతకు భంగం వాటిల్లినట్లు సాయి భక్తులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. చెప్పులు, రాళ్ళు, టెంకాయలు విసురుకుంటూ పోలీసు వాహనాలను సైతం ధ్వంసం చేసే వరకు జరిగిన పరిణామాలపై పుట్టపర్తి రాజకీయం అట్టుడుకిపోయింది. తుదకు పోలీసులు లాఠీ చార్జ్ చేసి వైరి వర్గాలను చెదరగొట్టి శాంతి భద్రతలేను అదుపులోకి తీసుకురావడం జరిగింది.

పుట్టపర్తిలో జరిగిన సంఘటనపై వైసీపీ నాయకులుపై చర్యలు తీసుకోవాలి

- బికె.పార్థసారథి

టిడిపి నేత బికె.పార్థసారథి

అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో

పుట్టపర్తిలో జరిగిన సంఘటన చాలా దురదృష్టకరం, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను, అధికార పక్షం తప్పులు చేసినప్పుడు, ప్రతిపక్షం వాటిని చూపించడం ఆనవాయితీ. యువగళ: పాదయాత్రలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అవినీతిపై చేసిన ఆరోపణలపై వాస్తవాలను చెప్పేందుకు బయల్దేరిన మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డిపై వైకాపా నాయకులు, కార్యకర్తలు లేనిపోని ఆరోపణలు చేస్తూ.. చేసిన తప్పులు, అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు మా పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేయడం దారుణం. శ్రీధర్‌రెడ్డిపై వచ్చిన ఆరోపణలకు సవాల్ తీసుకున్నప్పుడు.. దాన్ని నిరూపించుకోవాలి కానీ ఇలా చేసిన అవినీతి అక్రమాలు కప్పిపుచ్చుకునేందుకు తప్పించుకునే విధంగా తెలుగుదేశం పార్టీ నాయకులపై దాడులు చేసి డైవర్షన్ రాజకీయాలు చేయడం సిగ్గు చేటు శ్రీధర్‌రెడ్డి.. గుర్తుంచుకో.. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేసిన వైకాపా నాయకులు, కర్తలపై తక్షణం పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలి, ప్రభుత్వాలు మారుతుంటాయి.. ఇలా ఏక పక్షంగా పోలీసులు వ్యవహించరాదు, వెంటనే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు వారికి తెలిజేస్తున్నామన్నారు.

యువతకు భరోసా యువగళం పాదయాత్ర

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తీవ్రంగా మండి పడ్డారు. శనివారం ఆయన అనంతపురంలో విలేకర్లతో మాట్లాడుతూ.. జగన్ తన ఎన్నికల మేనిఫెస్టోలో 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి దారుణంగా మోసం చేశాడన్నారు. ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో జగన్ తొలి మూడేళ్ల పాలనలో 21,575 మంది యువత బలవన్మరణానికి పాల్పడ్డారని, ఒక ఎంపి అడిగిన ప్రశ్నకు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో 571 మంది యువతి, యువకులు మత్తు పదార్థాలకు బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారని, ఎన్‌సియర్‌బి నివేదిక స్పష్టం చేసిందన్నారు. తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో దాదాపు ఆరు లక్షల మందికి నిరుద్యోగ భృతిని ఇచ్చామని గుర్తు చేశారు. అలాగే 5.71 లక్షల మందికి ఉద్యోగాఅవకాశాలు కల్పించినట్లు స్వయంగా అసెంబ్లీ, వైసీపీ ప్రభుత్వమే ఒప్పుకుందన్నారు. రాష్ట్రంలో యువతకు మంచిరజులు రావాలన్నా, పరిశ్రమలు ఏర్పాటు కావాలన్నా, సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావాలన్నా, వ్యవసాయం బతికి బట్టకట్టాలన్నా ఒక్క చంద్రబాబునాయుడు పాలనతోనే సాధ్యమని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు తెలిపారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

సీఎం సహాయ నిధి చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు అయిన చెక్కులను కదిరి ఎమ్మెల్యే డా.పివి సిద్దారెడ్డి లబ్దిదారులకు పంపిణీ చేశారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదలైన రూ.6.21 లక్షల చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్య, వైద్యానికి ముఖ్యమంత్రి జగన్, ప్రత్యేక ప్రాధాన్యత నిస్తున్నారన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యధికమైన వసతులతో కూడిన సౌకర్యాలను కల్పిస్తూ ప్రతి పేద వారికి కార్పోరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ధర్మవరంలో నారా లోకేష్ పాదయాత్ర

నారా లోకేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త బ్యూరో

ధర్మవరం పట్టణంలో రాత్రి యువగళం నారా లోకేష్ పాదయాత్ర పొద్దుపోయే వరకు కొనసాగింది. కిక్కిరిసి పోయిన ధర్మవరం వీధులు, నారా లోకేష్‌ను చూసేందుకు భారీగా తరలి వచ్చిన ప్రజలు, నాలుగు గంటలకు పైగా ధర్మవరం పట్టణంలో సాగుతున్న పాదయాత్ర, పార్టీక్యాడర్ కేరింతలు, అభిమానులు కోలాహలం మధ్య ముందుకు నడుస్తున్న నారా లోకేష్ ధర్మవరంలో కార్యకర్తలకి జోష్ నింపారు.

నారా లో కేష్‌కు వినతి అందిస్తున్న దృశ్యం

ఓ రామ నా రామ జయజయరామ

భక్తుల మధ్య కదులుతున్న ఆంజనేయస్వామి రథోత్సవం

డి.హిరేహాళ్ ఏప్రిల్ 1 ప్రభాతవార్త :

ఓరామ నారామ జయజయరామ అంటు శ్రీ కోదండరాముడి ఉత్సవాల్లో రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి తో పాటు పాల్గొన్న భక్తజనం స్వామివారికి జెజేలు పలికారు. శనివారం డి.హిరేహాళ్ మండలం గొడిసెలపల్లి గ్రామంలో నవమి అనంతరం దశమి రోజున సాంప్రాదాయ బద్దంగా ఆనవాయితీగా వస్తున్న శ్రీ సీత, రాముడు, ఆంజనేయస్వాముల వారి ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామస్థులు భక్తులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆనవాయితీ ప్రకారం పూజారులు ఉదయం గ్రామదేవత దేవమ్మ అమ్మవారిని అంగరంగ వైభవంగా అలంకరించి జల్దికి తీసుకెళ్ళి ప్రత్యేక పూజలు జరిపించి తిరిగి అమ్మవారిని దేవాలయంకు తీసుకొచ్చి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు. ఈ నేపథ్యంలో అర్చకులు శ్రీరామస్వామి ఆలయంలో సీత రామస్వాముల వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించి స్వామివారి గొప్పతనాన్ని, విలువలు, జీవనసరళి తదితర అంశాలను భక్తులకు వివరించారు. అనంతరం సీత రామస్వాముల భక్తులు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి రథోత్సవం నిర్వహించారు. స్వామివారి తేరు భక్తుల కోలాహలం మధ్య గ్రామ వీధుల గుండా కదిలింది. అనంతరం స్వామివారి రథోత్సవం తిరి స్వామివారి ఆలయ ప్రాంగణంకు చేరుకుంది. ఈ నేపథ్యంలో ఆలయ కమిటి వారు ఎమ్మెల్యే కాపును ఘనంగా సన్మానించారు. గ్రామంలో ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండ డి.హిరేహాళ్ ఎస్.ఐ.రామకృష్ణారెడ్డి గట్టి బందోబస్తు నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా గ్రామంలో సర్పంచి రాళ్ళ రామలక్ష్మి, మండల సచివాలయాల కన్వీనర్ రాళ్ళ తామ్మారెడ్డి ఆధ్వర్యంలో సొంత నిధులతో నిర్వహించిన కబడి పోటీల్లో గెలుపొందిన గొడిసెలపల్లి టీంకు ప్రథమ బహుమతిగా రూ.15000లు, ద్వితీయ బహుమతి ఉద్దేహాళ్ టీంకు రూ.10000లు, తృతీయ బహుమతి రాంపురం టీంకు రూ.5000లు, నాల్గవ బహుమతి గొడిసెలపల్లి టీంకు రూ.2500లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ ఎం.వన్నూరుస్వామి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవాంద్రనాథ్‌రెడ్డి, సర్పంచి మల్లికార్జున, ఆపార్టీ నాయకులు పెద్దఆంజనేయ, కల్యం సరేష్, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్‌యాదవ్, రామకృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, సింగాడి మంజునాథ్, నల్లంబల్ల వంద్రప్ప, ఖాశీంపీర, వెంటేశ్వర, రైటర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

స్వామివారి ఉరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాపు

మహిళల ఆర్థిక స్వావలంబనయే జగనన్న లక్ష్యం

- ఎమ్మెల్యే వైవిఆర్, జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

- డ్వాక్రా సంఘాల మహిళలకు రూ.12.71 కోట్ల చెక్కుల పంపిణీ

ఎమ్మెల్యే వైవిఆర్ చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

రాష్ట్రంలో కుటుంబాలకు వెన్నెముకగా నిలిచే మహిళామణులకు ఆర్థిక స్వావలంబనకు జగనన్న ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి వుందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యలు పేర్కొన్నారు. మహిళలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు పలు పథకాలను ప్రభుత్వం అమలు చేసో ్తందని వారు పేర్కొన్నారు. గుత్తి పట్టణంలోని ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో శనివారం డ్వాక్రా సంఘాల మహిళలకు మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 12.71 కోట్ల విలువైన చెక్కులను డా ్వక్రా సంఘాల మహిళలకు అందచేశారు. మున్సిపాలిటీ పరిధిలో 621 డ్వాక్రా సంఘాల్లోని 5783 మంది మహిళలకు లబ్ది చేకూరేవిధంగా 5.57 కోట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 677 గ్రూపులకు చెందిన 6902 మంది మహిళలకు 7.20 కోట్ల చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి వైఎస్ఆర్ సున్నావడ్డీ, చేయూత, ఆసరా, ఉన్నతి, స్త్రీనిధి, జగనన్నతోడు, తదితర పథకాలను మహిళలకు అమలు చేస్తున్నామన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేస్తున్నామన్నారు. అదేవిధంగా విద్యాభివృద్ధికి వేల కోట్ల రూపాయల వ్యయంతో ఉచితంగా ట్యాబ్‌లు అందచేస్తున్నామన్నారు. విద్యతోనే కుటుంబాలభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అంతకు మునుపు సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్‌చైర్మన్లు వరలక్ష్మియాదవ్, పద్మలతారెడ్డి, జెడ్‌పిటిసి రాధికాయాదవ్, ఎంపిపి విశాలాక్షి, వైస్ఎంపిపిలు తిరుపాలమ్మ, నాగేశ్వరమ్మ, మార్కెట్‌యార్డుచైర్మన్ సునీలాయాదవ్, కమీషనర్ శరత్‌చంద్ర, ఎంపిడిఓ శ్రీనివాసులు, తహశీల్దార్ మహబూబ్‌బాష, టౌన్‌ప్లానింగ్ అధికారి సత్తార్, మెప్మా కో ఆర్డినేటర్ కిరణ్, ఏపిఎం మల్లికార్జున, వైకాపా జిల్లా నాయకులు మల్లయ్యయాదవ్, రాజ్‌కుమార్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, క్రషర్ మధు, సివి రంగారెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

ప్రజా సంక్షేమం గాలికి వదిలి ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట

- మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తిటౌన్, ఏప్రిల్ 01, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి ధనార్జనే ధ్యేయంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పని చేస్తున్నారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. శనివారం టిడిపి కార్యాలయంలో పల్లె మాట్లాడుతూ, ఎప్పుడూ లేని విధంగా పుట్టపర్తిలో యుద్ధవాతావరణం చోటు చేసుకోవడం బాధాకరమన్నారు. సత్యసాయి భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా వైసిపి నాయకులు ప్రవర్తించారన్నారు. బిల్డర్లతో, లే ఔవుట్‌లలో ఎమ్మెల్యే డబ్బులు గుంజాడని దీంతో చాలా మంది రియల్‌ఎస్టేట్ వ్యాపారం మానుకున్నారన్నారు. ఉద్యోగులతో దందా చేశాడని, తామము అధికారంలో ఉన్నపుడు రహదారులకు నిధులు మంజూరు చేశామని, అవే రహదారులను ఇప్పుడు ప్రారంభిస్తూ తానే నిధులు మంజూరు చేయించాననడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని 193 చెరువులకు తమ హయాంలోనే డిపిఆర్ తయారు చేశామని, కేంద్ర ప్రభుత్వం నిధులతో జాతీయ రహదారులు వేస్తుంటే అవి కూడా తానే వేయిస్తున్నట్లు శ్రీధర్ రెడ్డి డబ్బాకొట్టుకుంటున్నాడన్నారు. సత్యసాయి జిల్లా తానే తెచ్చానని గ్రల్బాలు పలుకుతున్నారని, ముందు నుండి పలు పార్టీలతో పాటు డిమాండ్ చేశారని, ప్రత్యేకించి సత్యసాయి ట్రస్ట్, ఆర్.జె.రత్నాకర్ కృషి ఉంది తప్ప ఎమ్మెల్యే కృషి ఏమీ లేదన్నారు. ఈ రోజు జరిగిన సంఘటనకు పోలీసు వైఫల్యమే కారణమన్నారు. పోలీస్ 30 యాక్ట్ ప్రకారం ఇరువర్గాలను నిర్బంధించి ఉంటే ఈ సంఘటన జరిగేదే కాదన్నారు. ఈ విష సంస్కృతికి త్వరలోనే చరమగీతం పాడతామని పల్లె హెచ్చరించారు.